ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ఎలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే ఎషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :339 03 మంగళవారం నవంబర్2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం..

## వారికంటే మేమే బెటర్: ట్రంప్




-చైనా, రష్యా అమెరికాపై నిఘా పెట్టాయన్న ట్రంప్
-అమెరికా కూడా ఆ దేశాలపై గూఢచర్యం చేస్తున్నట్లు వెల్లడి
-ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని వెల్లడి
-ఇరాన్‌తో చర్చలకు ఎవరూ ముందుకు రావడం లేదని వ్యాఖ్య
-యుద్ధం ముగిశాక చమురు ధరలు భారీగా తగ్గుతాయని అంచనా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అమెరికాపై నిఘా పెట్టినట్లే తాము కూడా వాటిపై నిఘా పెడుతున్నామని చెప్పారు. పైగా, వాటి కంటే మెరుగ్గా గూఢచర్యం చేయగలమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుతోందని, చమురు ధరలు కూడా దిగివస్తున్నాయని పేర్కొన్నారు. మిగతా 2 లో

## తెలంగాణలో సైబర్ నేరగాళ్ల విధ్వంసం..

## గంటకు రూ.17 లక్షలు స్వాహా!




సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడులు, డిజిటల్ అరెస్టులు తదితర మోసాల ద్వారా ప్రజల బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు వీరి బారిన పడి నిరుడు జనవరి 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రూ.1,104.42 కోట్లు కోల్పోయినట్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్బీ) వెల్లడించింది. మిగతా 2 లో

## తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. . మిగతా 2 లో

## రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి: షర్మిల డిమాండ్




-చంద్రబాబు ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు
-ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపణ

## ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?: రాంచందర్ రావు




-కేరళలో కాంగ్రెస్ విజయాన్ని ప్రస్తావించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
-కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శ
-అమిత్ షా హైదరాబాద్ పర్యటనతో ఆరోపణలకు సమాధానం ఇస్తారని వెల్లడి
-అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా వచ్చే అవకాశం ఉందని అంచనా
-వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భాజపాదే అధికారమని ధీమా

## నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

## 29న భారీ బహిరంగ సభ

▸▸కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
▸▸మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
▸▸రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు.ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.



## ఏఐకి భౌతిక రూపం..

### 'మ్యాక్స్' హ్యూమనాయిడ్ రోబోను పరిచయం చేసిన మెటా!



-చైనా స్టార్టప్ 'ఫోరియర్'తో కలిసి 'మ్యాక్స్' అనే హ్యూమనాయిడ్ రోబోను తయారుచేసిన మెటా
-కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఈ ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయడం విశేషం
-భవిష్యత్తులో మెటా ఏఐ ఏజెంట్ 'మ్యూజ్'కు ఇదే భౌతిక రూపం కావచ్చని అంచనా
-టెస్లా ఆప్టిమస్, ఫిగర్ వంటి రోబోలకు పోటీగా మెటాను నిలబెట్టే ప్రయత్నం
-అమెరికా-చైనా ఉద్రిక్తతల నడుమ ఈ భాగస్వామ్యంపై టెక్ వర్గాల్లో ఆసక్తి

సోషల్ మీడియా దిగ్గజం మెటా ఇప్పుడు సరికొత్త రంగంలోకి అడుగు పెట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను (ఏఐ) కేవలం స్క్రీన్లకు, యాప్‌లకు పరిమితం చేయకుండా దానికి ఒక భౌతిక రూపాన్ని ఇచ్చేందుకు నడుం బిగించింది. ఇందులో భాగంగా చైనాకు చెందిన రోబోటిక్స్ స్టార్టప్ 'ఫోరియర్' సహకారంతో 'మ్యాక్స్' అనే హ్యూమనాయిడ్ రోబో ప్రోటోటైప్‌ను కేవలం మూడు నెలల వ్యవధిలోనే అభివృద్ధి చేసి టెక్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది.మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని మెటా, తన ఏఐ ఏజెంట్ 'మ్యూజ్'కు భవిష్యత్తులో భౌతిక రూపాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టింది.

మిగతా 2లో...

## ఓబీసీ గణనపై తీర్మానం చేయండి:

### సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ




-ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్
-జనగణనలో ఓబీసీ కులగణనపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి
-ఆదివాసీల మతానికి ప్రత్యేక కాలమ్ చేర్చాలని సూచన

జాతీయ జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. మిగతా 2 లో

## ఏపీ తీరం వైపు 'మురసు'..

### పోర్టుల్లో పెను ప్రమాద హెచ్చరికలు.. దక్షిణ కోస్తాలో రెడ్ అలర్ట్

2 లో




-'మురసు' తుపానుతో కోస్తాంధ్ర అలజడి
-నిజాంపట్నం, వాడరేవు పోర్టులకు 10వ నంబర్ ప్రమాద హెచ్చరిక
-ఒంగోలు సమీపంలో తీరం దాటనున్న తీవ్ర తుపాను
-బాపట్ల సహా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం




## రిలయన్స్ దూకుడుతో మార్కెట్ల పరుగులు..

**1,233 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

-సెన్సెక్స్ 1,233 పాయింట్లు పెరిగి 75,692 వద్ద ముగింపు
-నిఫ్టీ 387 పాయింట్లు లాభపడి 23,440కు చేరిక
-రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 11.64 శాతం జంప్
-ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 5.95 శాతం పెరుగుదల
-ముడి చమురు ధరలు 4 శాతానికి పైగా తగ్గుదల

ప్రజావీక్షణం
దినపత్రిక

## రిలయన్స్ దూకుడుతో మార్కెట్ల పరుగులు..
## 1,233 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

మొదటిపేజీ తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని భారీ లాభాలతో ప్రారంభించాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,233.25 పాయింట్లు (1.66 శాతం) పెరిగి 75,692.78 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 387.70 పాయింట్లు (1.68 శాతం) లాభపడి 23,440.80 వద్ద ముగిసింది. రెండు సూచీలూ రోజులో గరిష్ఠ స్థాయిల వద్దే ముగియడం విశేషం. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు భారీగా పుంజుకోవడం, ముడి చమురు ధరలు తగ్గడం మార్కెట్లకు ప్రధానంగా కలిసొచ్చాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 11.64 శాతం దూసుకెళ్లింది. టాటా స్టీల్ 5.64 శాతం, అల్ట్రాటెక్ సిమెంట్ 2.75 శాతం, ఎస్‌బీఐ 2.71 శాతం, ఎన్‌టీపీసీ 2.37 శాతం, మారుతి సుజుకి 2.16 శాతం చొప్పున లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి.మరోవైపు ఐటీ షేర్లలో కొంత అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇన్ఫోసిస్ 1.61 శాతం నష్టపోయి ప్రధాన సూచీల్లో అత్యధికంగా పడిపోయిన షేరుగా నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంక్ 0.65 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.63 శాతం, సన్ ఫార్మా 0.58 శాతం, యాక్సిస్ బ్యాంక్ 0.47 శాతం చొప్పున తగ్గాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్ కూడా స్వల్ప నష్టాలతో ముగిశాయి.రంగాల వారీగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 5.95 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. మెటల్ సూచీ 3.21 శాతం, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 2.70 శాతం లాభపడ్డాయి. ఆటో, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్టీ, కెమికల్స్ షేర్లలోనూ కొనుగోళ్లు జరిగాయి. అయితే మీడియా సూచీ 0.76 శాతం, ఐటీ సూచీ 0.50 శాతం నష్టపోయాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం కూడా దేశీయ మార్కెట్లకు ఊరటనిచ్చింది. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 4.23 శాతం తగ్గి బ్యారెల్‌కు 99.72 డాలర్లకు చేరగా, బ్రెంట్ క్రూడ్ 4.28 శాతం పడిపోయి 108.57 డాలర్ల వద్ద ట్రేడైంది. అమెరికా–ఇరాన్ మధ్య దౌత్య ప్రయత్నాలు మళ్లీ ఊపందుకోవడంతో చమురు సరఫరాలపై ఆందోళనలు కొంత తగ్గినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా

రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

## ఈపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి: షర్మిల డిమాండ్

-రిగ్గింగ్‌లో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మించిపోయారని వ్యాఖ్య

-అక్రమాలు జరిగిన చోట ఈ-పోలింగ్ నిర్వహించాలని ఈసీకి డిమాండ్

-దోషులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు."రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు.ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ ఫుటేజ్‌లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అక్రమాలకు సహకరించిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?: రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

## ఏపీ తీరం వైపు 'మురసు'..
## పోర్టుల్లో పెను ప్రమాద హెచ్చరికలు.. దక్షిణ కోస్తాలో రెడ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. తుపాను తీవ్రతను సూచిస్తూ కోస్తాంధ్రలోని ప్రధాన ఓడరేవుల్లో ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. ముఖ్యంగా, బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం, వాడరేవు ఓడరేవుల్లో అత్యంత తీవ్రతను సూచించే 10వ నంబర్ ప్రమాద హెచ్చరికను ప్రదర్శించారు. అదేవిధంగా, మచిలీపట్నం పోర్టులో 9వ నంబర్, కృష్ణపట్నం పోర్టులో 8వ నంబర్ సిగ్నల్స్ జారీ చేశారు. విశాఖపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ, కళింగపట్నం ఓడరేవుల్లో 3వ నంబర్ హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.గత 6 గంటలుగా ఈ తుపాను గంటకు 10 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. సోమవారం మధ్యాహ్నం నాటికి ఇది నెల్లూరుకు 100 కి.మీ, కావలికి 120 కి.మీ, ఒంగోలుకు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, సోమవారం (నవంబర్ 2) అర్ధరాత్రి నుంచి మంగళవారం (నవంబర్ 3) తెల్లవారుజాము మధ్యలో నెల్లూరు-నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో ఈ తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఒంగోలుకు దక్షిణం వైపున ఇది తీరం దాటుతుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. బాపట్ల జిల్లాలో మంగళవారం (నవంబర్ 3) పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. సూర్యలంక బీచ్‌ను మూసివేసి, పర్యాటకులు, స్థానికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇదే తరహాలో ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. సహాయక చర్యల కోసం బాపట్లలో 9281413774, గుంటూరులో 9440827526 నంబర్లతో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.తుపాను ప్రభావంతో పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముఖ్యంగా విజయవాడ-గూడూరు, తెనాలి-రేపల్లె మార్గాల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. విజయవాడ, భోగాపురం విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన అనేక విమాన సర్వీసులను కూడా నిలిపివేశారు. కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు, లోతట్టు ప్రాంతాలు 1 నుంచి 1.5 మీటర్ల మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించారు.

## ఏఐకి భౌతిక రూపం..
## 'మ్యాక్స్' హ్యూమనాయిడ్ రోబోను పరిచయం చేసిన మెటా!

మొదటిపేజీ తరువాయి

'మ్యాక్స్' ప్రత్యేకతలు ఏమిటి?'మ్యాక్స్' రోబో దాదాపు 5 అడుగుల ఎత్తు, 48 కిలోల బరువు ఉంటుంది. దీనికి మనుషుల్లాగే ఐదు వేళ్లతో కూడిన చేతులు, మాట్లాడేందుకు స్పీకర్లు, హావభావాలను ప్రదర్శించేందుకు ముఖం స్థానంలో ఒక స్క్రీన్ ఉన్నాయి. ఇది కేవలం ఫోరియర్ రోబోకు మెటా లోగో తగిలించడం కాదు. ఫోరియర్ హార్డ్‌వేర్‌ను వాడుకుంటూనే, మెటా తన అవసరాలకు అనుగుణంగా రోబో ఎత్తు, డిజైన్, తల, కెమెరాలు, చేతులు, పాదాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.మెటా నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం, ఈ రోబో 5 మీటర్ల దూరం నుంచి మనిషి గొంతును గుర్తించగలగాలి. 3 మీటర్ల దూరం నుంచి చేతి సైగలను అర్థం చేసుకోవాలి. సంభాషిస్తున్నప్పుడు కళ్లలోకి చూస్తూ మాట్లాడాలి. తాను వింటున్నానా, ఆలోచిస్తున్నానా, మాట్లాడుతున్నానా లేదా గందరగోళంలో ఉన్నానా అనే సంకేతాలను తన ముఖంలోని స్క్రీన్ ద్వారా తెలియజేయాలి. ఈ రోబో ఎన్విడియా జెట్సన్ థోర్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫామ్‌పై పనిచేస్తుంది. చిన్న వస్తువులను, బొమ్మలను చేతులతో పట్టుకోగలదు.భవిష్యత్ ప్రణాళికలు, పోటీ మెటా ఇప్పటికే 'మ్యాక్స్' రెండో వెర్షన్‌పై పనిచేయడం ప్రారంభించింది. ఈ కొత్త మోడల్‌లో చేతుల పనితీరును మెరుగుపరచడం, మెట్లు ఎక్కేందుకు అదనపు సెన్సార్లు, విజువల్స్ ప్రదర్శించేందుకు ప్రొజెక్టర్ వంటివి అమర్చనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ రోబోలను వాణిజ్యపరంగా విక్రయించే ఆలోచన లేదని, అంతర్గత పరిశోధనల కోసమే వీటిని అభివృద్ధి చేస్తున్నామని మెటా ప్రతినిధి తెలిపారు. అయితే, భవిష్యత్తులో పూర్తిస్థాయి ఉత్పత్తిగా మార్కెట్లోకి తెచ్చేందుకే ఈ ప్రయోగాలు జరుగుతున్నాయని టెక్ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం హ్యూమనాయిడ్ రోబోల రంగంలో తీవ్రమైన పోటీ నెలకొంది. ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా 'ఆప్టిమస్', ఫిగర్ కంపెనీ రోబోలు, 1ఎ టెక్నాలజీస్ వారి 'నియో' వంటివి ఇప్పటికే ఈ రేసులో ఉన్నాయి. వీటికి గట్టి పోటీ ఇచ్చేందుకే మెటా సన్నద్ధమవుతోంది.

## చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం.. వారికంటే మేమే బెటర్: ట్రంప్

మొదటిపేజీ తరువాయి

అమెరికాపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయన్న ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. అయోవాలోని డుబుక్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. చైనా, రష్యా అమెరికాపై నిఘా పెడుతున్నాయని తనకు తెలుసని చెప్పారు. తాము కూడా ఆ దేశాలపై నిఘా ఉంచుతున్నామని, ఈ విషయంలో తమదే పైచేయి అని వ్యాఖ్యానించారు.ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశానికి రాడార్లు, వైమానిక రక్షణ ఆయుధాలు లేవని అన్నారు. నాయకులు కూడా లేకుండా చేశామని వ్యాఖ్యానించారు. చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ముగింపు దశకు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.కాన్సస్‌లోని సలీనాలో జరిగిన మరో సభలో ట్రంప్ ఆర్థిక అంశాలపై మాట్లాడారు. గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం 1.7 శాతానికి తగ్గిందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధిక ధరల సమస్యను వారసత్వంగా పొందానని, తాను దానికి కారణం కాదని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించకుండా అడ్డుకున్నామని పేర్కొన్నారు. బరాక్ ఒబామా, బైడెన్ హయాంలతో పోలిస్తే ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. దేశ భద్రత, ప్రపంచ శాంతి కోసం ఇంధన ధరలు పెరగడం చిన్న మూల్యమేనని వ్యాఖ్యానించారు.అమెరికాలో మంగళవారం మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ డుబుక్‌లో రెండు గంటలకు పైగా ప్రసంగించారు. అనంతరం సలీనాకు వెళ్లి చివరి ప్రచార సభలో పాల్గొన్నారు.

## ఓబీసీ గణనపై తీర్మానం చేయండి: సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి

ఓబీసీ కులగణనతో పాటు, ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని కవిత తన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన, అధికారిక గణాంకాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆమె అభిప్రాయపడ్డారు. కులాల వారీగా లెక్కలు తేలితేనే వారికి సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంస్కృతి, ప్రకృతి ఆరాధనను దృష్టిలో ఉంచుకుని జనగణనలో వారి మతాన్ని నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్మానాలను ఆమోదించాలని కవిత కోరారు.

## తెలంగాణలో సైబర్ నేరగాళ్ల విధ్వంసం..
## గంటకు రూ.17 లక్షలు స్వాహా!

మొదటిపేజీ తరువాయి


సగటున రోజుకు రూ.4.05 కోట్లు, గంటకు రూ.16.86 లక్షలు, నిమిషానికి రూ.28 వేల చొప్పున నష్టపోయినట్టు స్పష్టమవుతున్నది.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతున్నది. దీంతో సైబర్ నేరగాళ్లు ఈ ఏడాది కూడా రాష్ట్ర ప్రజలను భారీగానే కొల్లగొట్టారు. వివిధ మోసాల ద్వారా జనవరి 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు మరో రూ.881.72 కోట్లు కాజేశారు. వీరి బ్యాంకు ఖాతాల్లోని నగదును నిలిపివేసేందుకు తెలంగాణ పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నరు. నిరుడు జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య రూ.183.11 కోట్లు, ఈ ఏడాది తొలి 9 నెలల్లో మరో రూ.260.30 కోట్లు ఫ్రీజ్ చేసినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ముగిసిన సైబర్ సెక్యూరిటీ మాసోత్సవం సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించిన మాసోత్సవం విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 1న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగింది. పోలీస్ యూనిట్ల పరిధిలోని విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో కమ్యూనిటీ సమావేశాల ద్వారా సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలను వేదికలుగా మలుచుకుని 4,248 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినట్టు డీజీ శిఖాగోయెల్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలను ఏడాది పొడవునా కొనసాగించనున్నట్టు తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
3
www.prajaveekshanam.in

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి..

**ఎస్ఈసీ అనిల్ చంద్ర పూనేఠ కు నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఫిర్యాదు.**



**విజయవాడ : నవంబర్ 2 ( ప్రజా వీక్షణం )**

పులివెందులలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకోకపోవడం గురించి ఓటు వేయను అనడం గురించి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఈరోజు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కు ఫిర్యాదు చేశారు.ఒక ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్నటువంటి వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నేను ఓటు వేయను అనటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎన్నికల కమిషనర్ కు రావు సుబ్రహ్మణ్యం వివరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓటు హక్కుని రద్దు చేయమని లిస్ట్ ఆఫ్ పొలిటికల్ పార్టీస్ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తొలగించమని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యొక్క గుర్తింపుని రాష్ట్ర ఎన్నికల సంఘం దగ్గర రద్దు చేయమని వినతి పత్రం అందించారు. జగన్మోహన్ రెడ్డి ఓటు వేయకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు కూడా ఓటు వేయకూడదు కదా అని వాళ్లకు ఓట్లు వేయమని ఏ విధంగా ఓటర్లను అభ్యర్థిస్తారని రావు సుబ్రహ్మణ్యం ఎస్ఈసీ కి తెలిపారు.రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతా ఉంటే ఓర్చుకోలేక గత స్థానిక సంస్థల ఎన్నికల మాదిరిగానే ఈ స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తే దాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకున్నందుకే తన అక్కస్సు వెళ్లగక్కుతూ ఓటు హక్కుని జగన్మోహన్ రెడ్డి వినియోగించుకోలేదని రావు సుబ్రహ్మణ్యం మీడియాకు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఉన్న మీడియాతోటి ప్రజాస్వామ్యం అన్నా నైతిక విలువలన్న జగన్మోహన్ రెడ్డికి ఇష్టం ఉండదని,రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని పరిహాసం చేసే లాగా ఆయన మాట్లాడటాన్ని బట్టి ఆయనకి ప్రజాస్వామ్యం అన్న ఓటు హక్కు అన్న ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందని అన్నారు.నవతరం పార్టీ నుండి వచ్చిన వినతి పత్రాన్ని క్షుణ్ణంగా చదివిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పూనేట తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రం నుండి ప్రజలు బహిష్కరించాలని, ఓటు హక్కును గౌరవించినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు రద్దు చేసే అంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా రావు సుబ్రమణ్యం మీడియాకు వివరించారు.

# ఎల్ నినో ప్రభావం

## -- విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..



**దేవరకద్ర నవంబర్ 2 ప్రజావిక్షణం**


ప్రకృతి పట్ల అవగాహన ఆరోగ్యం పట్ల శ్రద్ధ పర్యావరణ పరిరక్షణ పై బాలికల ఉన్నత పాఠశాల దేవరకద్ర పాఠశాల విద్యార్థులకు దేవరకద్ర మండల విద్యాశాఖాధికారి పి. బలరాం మరియు నాగేంద్రమ్మ, సోమవారం ప్రతిజ్ఞ చేయించారు.ఎలీ నీనో పై వారు మాట్లాడుతూ
ప్రకృతిలో సంభవించే వాతావరణ మార్పులలో ఎల్ నినో ఒకటి. పసిఫిక్ మహాసముద్రంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగడం వల్ల ప్రపంచ వాతావరణంపై ప్రభావం పడుతుంది. భారతదేశంలో కొన్ని సందర్భాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే ప్రతిసారీ ఒకే విధమైన ప్రభావం ఉండదు. ఈ నేపథ్యంలో విద్యార్థులుగా మనం పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు..ఎండ తీవ్రత నుంచి రక్షణ..
అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకండి.ఎండలో ఎక్కువసేపు ఆడుకోవడం, తిరగడం చేయకండి.
బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ఉపయోగించండి.లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించండి.ఎండలో వ్యాయామాలు, క్రీడలు ఆడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోండి.తగినంత నీరు తాగండి..దాహం వేయకపోయినా తరచూ నీరు తాగండి.పాఠశాలకు వెళ్లేటప్పుడు నీటి సీసా వెంట తీసుకెళ్లండి.
కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి పానీయాలు తీసుకోవచ్చు.అధిక చక్కెర కలిగిన శీతల పానీయాలకు దూరంగా ఉండండి.
శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోండి. ఆహారపు అలవాట్లు..తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోండి.
పుచ్చకాయ, కర్బూజ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోండి.నిల్వ ఉంచిన, కలుషితమైన ఆహారాన్ని తినకండి.
సమయానికి ఆహారం తీసుకోండి.వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి. పాఠశాలలో పాటించాల్సిన జాగ్రత్తలు.. ప్రార్థన, ఆటలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఎండ తీవ్రతను గమనించాలి.తరగతి గదుల్లో గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలి.మధ్యమధ్యలో నీరు తాగడానికి విరామం తీసుకోవాలి.
తలనొప్పి, తలతిరగడం, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలి.అనారోగ్యంగా ఉన్నప్పుడు ఎండలో ఆటలు ఆడకూడదు. పర్యావరణ పరిరక్షణ
ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలి.చెట్లను నరకకుండా కాపాడాలి.నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలి.
వర్షపు నీటిని ఒడిసిపట్టే విధానాలపై అవగాహన పెంచుకోవాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి.పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. వాతావరణ మార్పులపై అవగాహనఎల్ నినో, లా నినా వంటి వాతావరణ పరిణామాల గురించి తెలుసుకోండి.వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించండి.
తప్పుడు సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకండి.నీటి కొరత, అధిక ఉష్ణోగ్రతలు వంటి సమస్యలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించండి. ఈ కార్యక్రమంలో రెండు కాంప్లెక్స్ లకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కర్లపాలెం మండలంలోని గ్రామాలలో విస్తృత ప్రచారం చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల : నవంబర్ 2 ( ప్రజా వీక్షణం )**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కర్లపాలెం మండలం చింతాయపాలెం, గాంధీనగర్,నక్కలవారిపాలెం,గణపవరం,పెదపులుగువారిపాలెం,కట్టావాద ,నర్రావారిపాలెం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జెడ్పిటీసి కూటమి అభ్యర్థి నక్కల లక్ష్మీ ,ఎంపిటీసి,ఎంపిపి అభ్యర్థి చీరాల శ్రీనివాస రెడ్డి ,చింతాయపాలెం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి కోనేటి సుందరమ్మ, గణపవరం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి యాజలి బుల్లెమ్మ ,పెదగొల్లపాలెం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి బోయిన వెంకట స్వామి లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి..

**దేవరకద్ర నవంబర్ 2 ప్రజావిక్షణం**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రజలు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఎండిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ అంశాలపై ప్రజలు దరఖాస్తులు ఫిర్యాదు చేశారు . వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హర్షద్, తదితరులు పాల్గొన్నారు.




## బాపట్ల మున్సిపల్ రిజర్వేషన్లపై కాపు సామాజిక వర్గం అసంతృప్తి!

**టీ స్టాళ్ల వద్ద తీవ్ర చర్చగా మారిన వార్డులు,చైర్మన్ పీఠం కేటాయింపులు**

**బాపట్ల : నవంబర్ 2 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల మున్సిపాలిటీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ స్థానికంగా తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. మున్సిపల్ పరిధిలోని స్థానిక టీ స్టాళ్లు, ప్రధాన సెంటర్లు వద్ద ప్రస్తుతం ఇదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. రిజర్వేషన్ల కేటాయింపులో కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం లభించలేదనే భావన ఆ వర్గ నాయకులు, కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తిని రాజేస్తోంది.కూటమి ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గం బలంగా ఉన్న వార్డులను ఊహించని విధంగా 'మహిళా జనరల్' కు కేటాయించడంపై స్థానిక కాపు వర్గీయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.బాపట్ల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఈసారి కాపు సామాజిక వర్గం ఎంతగానో ఆశించింది. అయితే, కూటమి ఒప్పందాల్లో భాగంగా ఈ స్థానాన్ని బీజేపీకి కేటాయించడం, అలాగే అది 'ఎస్సీ' సామాజిక వర్గానికి రిజర్వ్ కావడం ఆ వర్గ ఆశలపై నీళ్లు చల్లింది.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అసలు మున్సిపల్ ఎన్నికలే జరగలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎన్నికలు జరుగుతున్నప్పటికీ కాపు వర్గానికి సముచిత స్థానం దక్కలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాపు సామాజిక వర్గం రాజకీయంగా చైతన్యవంతులు కాకూడదనే ఉద్దేశంతోనే వ్యూహాత్మకంగా రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రధాన వార్డులను మహిళా జనరల్‌గా మార్చారని టీ స్టాళ్ల వద్ద విస్తృతంగా చర్చ జరుగుతోంది.?రాబోయే మున్సిపల్ ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం కూటమి నాయకత్వానికి మింగుడుపడని సవాలుగా మారే అవకాశం ఉందని స్థానిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ఎర్రం నాయుడు ఆశయ సాధనే మా లక్ష్యం

## ప్రజాసేవలో ఆయన చూపిన మార్గంలో పయనిస్తాం: గొర్రెల శ్రీధర్

తాడేపల్లిగూడెం ప్రతినిధి నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలో తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు 14వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీధర్ తొలుత ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ ఎర్రం నాయుడు మనకు దూరమై 14 సంవత్సరాలు గడిచినా, ఆయన ఇప్పటికీ మన మధ్యనే ఉన్నారనే భావన కలుగుతోందని తెలిపారు. ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎర్రం నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఎర్రం నాయుడు కుటుంబ సభ్యులైన కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, ఆదిరెడ్డి భవాని తదితరులు ప్రజలకు సేవలందిస్తున్నారని, అదే స్ఫూర్తితో తాను కూడా ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం చేస్తానని స్పష్టం చేశారు. ఎర్రం నాయుడు జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ, ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొంటూ మరోకసారి ఆ మహనీయుడికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.







# అభివృద్ధి పనులే ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రం

## గత ప్రభుత్వ పాలనకు.. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించండి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు, నవంబర్ 2 (ప్రజా వీక్షణం )

వీరులపాడు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి బలపరిచిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.మండలంలోని పొన్నవరం గ్రామం నుంచి ప్రారంభమైన ప్రచారంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఇతర కూటమి నాయకులు పాల్గొని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో జరిగిన పనులకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మండల కేంద్రాలకు అనుసంధానంగా చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించాలని కోరారు.“చెప్పాం.. చేస్తున్నాం.. చేయబోతున్నాం” అనే నినాదంతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని వివరించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలను కోరారు.



# పోలవరం నియోజకవర్గంలో హోరాహోరీగా కూటమి ఎన్నికల ప్రచారం..





-జీలుగుమిల్లి మండలంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భారీ రోడ్‌షో, చైతన్య ర్యాలీ!

- గ్రామాల్లో వీధివీధినా అడుగుపెడుతూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

- జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

- ఉప్పెనలా కదిలిన కూటమి శ్రేణులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు

జీలుగుమిల్లి, నవంబర్ 02 (ప్రజా వీక్షణం):

పోలవరం నియోజకవర్గంలో ఎన్నికల రాజకీయం రంజుగా మారుతోంది. అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి పార్టీల శ్రేణులు ప్రచారంలో జోరు పెంచాయి. ఇందులో భాగంగా సోమవారం జీలుగుమిల్లి మండలంలో పోలవరం యువ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో అత్యంత భారీ రోడ్‌షో, చైతన్య ర్యాలీ నిర్వహించారు.
జీలుగుమిల్లి మండల పరిధిలోని పాలచర్ల, చంద్రమ్మకాలనీ, సిర్రివారిగూడెం, బర్రింకాలపాడు, తాటియకులగూడెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బాలరాజు విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ ప్రచారంలో ఆయన ప్రతీ వీధికి, ప్రతీ గడపకూ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు.కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా భారీ ప్రచారం: గ్రామాల్లో నిర్వహించిన ఈ పర్యటనలో స్థానిక సంస్థల ఎన్నికల సమరభేరి మోగింది. మండలంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే బాలరాజు ప్రచారాన్ని హోరెత్తించారు.జెడ్పీటీసీ అభ్యర్థి: కుంజా నాగమణి
ఎంపీటీసీ అభ్యర్థులు: కారం సుజాత, జాస్తి హేమ
వీరందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి, నియోజకవర్గంలో కూటమి సత్తా చాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాల్లో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకు మంగళహారతులతో, పూలవర్షంతో మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సైనికులా పనిచేసి విజయాన్ని అందించాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
వివిధ గ్రామాల్లో నిర్వహించిన బహిరంగ సభలు, రోడ్‌షోల సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉద్దేశించి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పాలనలోని వైఫల్యాలను, కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులకు తిరుగులేని విజయాన్ని అందించాలని కోరారు.
భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు: ఈ భారీ రోడ్‌షోలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కదిలివచ్చారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, కూటమి సీనియర్ నాయకులు గూడపాటి పుల్లయ్య, దొంగ మురళి, వెలగల అజయ్, ఉండవల్లి రామకృష్ణ, ఉప్పలూరి శ్రీనివాసరావు, జాస్తి సత్యనారాయణ, ఆచంట విష్ణుమూర్తి, కర్రి మహేష్, సూరిశెట్టి మహేష్, కొమ్ము రాజకుమార్, సూరిశెట్టి శ్రీను, మానుకుండా రాజకుమార్, వీరయ్య, గారపాటి శ్రీను, బొల్లగాని అఖిల్, గద్దే సుబ్రహ్మణ్యం, ఉండవల్లి కిరణ్, ఈటా దేవీంద్ర, కోడెల్లి చిన్ని, రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, వనమా రాంబాబు, గంధం పద్మారావు, చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి నాగరాజు, చిర్రి అశోక్, ప్రేమ్, నారాగాని నరేంద్ర, చామన శేఖర్, యలమర్తి జాన్, కూరం వెంకటేశ్వరరావు, చిర్రి శ్రీను, కోలా మధు, మొడియం వెంకటకృష్ణ తదితర ప్రముఖులు, వందలాదిగా కూటమి శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామాల్లో పర్యటిస్తున్నంత సేపూ కూటమి అనుకూల నినాదాలతో హోరెత్తించడంతో జీలుగుమిల్లి మండలం అంతా ఒక పండగ వాతావరణం నెలకొంది.

# నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి





కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 2 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి అదనపు ఎలక్ట్రోరల్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నోటీసులు, హియరింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని, తొలగించిన ప్రతి ఓటరును తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని తెలిపారు.
జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, శిక్షణ ఉపపాలన అధికారి జాస్టిన్ జోయల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నోటీసులు, ఇయర్ రింగ్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడం జరిగిందని, ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొలగించిన ఓటర్లకు సంబంధించి స్వీకింగ్ ఆర్డర్ లు సిద్ధం చేయడం జరిగిందని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధం

## కేవీఆర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి.. 22 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు

నందిగామ నవంబర్ 2 (ప్రజా వీక్షణం )



నందిగామ: మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం తేల్చే ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉదయం కేవీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు లోవరాజు, నూతక్కి సురేష్‌బాబు పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది.కౌంటింగ్ కేంద్రంలో 32 వార్డులకు సంబంధించిన వార్డు సభ్యుల బ్యాలెట్ పత్రాలతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను కూడా లెక్కించనున్నారు. వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు కోసం 16 టేబుళ్లు, చైర్‌పర్సన్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కోసం 6 టేబుళ్లు ఏర్పాటు చేశారు.ముందుగా మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ.ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ లోవరాజు తెలిపారు.కౌంటింగ్ విధివిధానాలపై సోమవారం సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సోమవారం సాయంత్రానికే కేవీఆర్ కళాశాలలోని కౌంటింగ్ హాళ్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
5
www.prajaveekshanam.in

# జనం ప్రభంజనం..

## జనసముద్రమై కదిలిన ధర్మాజీగూడెం!





- లింగపాలెం మండలంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం
-ఉవ్వెత్తున ఎగసిపడిన జన కెరటం.. అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా కదలివచ్చిన జనవాహిని
- చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రచార ర్యాలీ

**లింగపాలెం /(ధర్మాజీగూడెం)సెప్టెంబర్ 02(ప్రజా వీక్షణం)**

సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడినట్లుగా.. ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గం పరిధిలోని లింగపాలెం మండలం ధర్మాజీగూడెం వీధులన్నీ జనసంద్రంగా మారాయి. డీజేల హోరు, యువత కేరింతలు, నాయకుల జోష్, ఆడపడుచుల ఆశీర్వాదాలు, దారి పొడవునా మహిళలు అందించిన నీరాజనాలు, అడుగడుగునా ఎదురైన హారతుల మధ్య సాగిన ప్రచార ర్యాలీ ఆద్యంతం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని ఈ జనప్రవాహం స్పష్టం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నేతృత్వంలో ఘనంగా ప్రచారం**

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి ఈ భారీ ప్రచార ర్యాలీని ముందుండి నడిపించారు. ఆయనతో పాటు జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ముసునూరి వెంకట సరోజినీ మరియు స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ చేపట్టిన ఈ ప్రచార సరళి స్థానికంగా సరికొత్త జోరును తెచ్చిపెట్టింది.

**గ్రామంలో ప్రతి వీధిని చుట్టేసిన అశేష జనవాహిని**

ధర్మాజీగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి కూడలి, ప్రతి వీధి కూడా ఈ ప్రచార ర్యాలీతో మార్మోగాయి. కాటమరెడ్డిపల్లి హైస్కూల్ రోడ్డు ప్రారంభం నుండి మొదలైన ఈ ర్యాలీ.. మసీదు సెంటర్, రాజీవ్ కాలనీ, బస్టాండ్ సెంటర్, మెయిన్ రోడ్డు, పడమట బజార్, రామాలయం వీధి, కొనిజర్ల రోడ్డు, హరిజనపేట, దర్గా ఏరియా, రాజుల వీధి, బీసీ కాలనీల మీదుగా మోడల్ కాలనీ వరకు సాగింది. కిక్కిరిసిన జనం మధ్య సాగిన ఈ ర్యాలీ చూసేందుకు రెండు కళ్ళు చాలవన్నట్లుగా సాగింది.

**ప్రజల నుంచి అపూర్వ ఆదరణ.. అభ్యర్థుల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం**

ర్యాలీ సాగిన ప్రతీ అడుగులోనూ స్థానిక ప్రజలు, కూటమి శ్రేణులు చూపిన ఆదరణ వర్ణనాతీతం. "మీకు మేమున్నాం.. మీ వెంటే నడుస్తాం.. మీ విజయానికి మా పూర్తి మద్దతు ఎప్పటికీ ఉంటుంది" అంటూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంఘీభావం తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హారతులు పడుతూ అభ్యర్థులను ఆశీర్వదించారు. యువత చేసిన నినాదాలు, చూపిన ఉత్సాహం ప్రచారానికి మరింత వూపునిచ్చాయి. ఈ భారీ స్పందనతో అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా మరింత రెట్టింపయ్యింది.

"ప్రజల ఇళ్ల నుంచి వెలువడిన ఈ ప్రజాసంద్రమే మా గెలుపునకు శ్రీకారం చుట్టింది. ధర్మాజీగూడెం అభివృద్ధికి, కూటమి అభ్యర్థుల భారీ విజయానికి ప్రజలందరూ ఏకతాటిపై నిలిచారు."అంటూ సొంగా రోషన్ కుమార్, చింతలపూడి శాసనసభ్యులు తెలిపారు.

**భారీగా పాల్గొన్న కూటమి శ్రేణులు**

ఈ ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక కార్యకర్తలు, వీరాభిమానులు, పెద్ద సంఖ్యలో యువకులు మరియు అశేష సంఖ్యలో ఆడపడుచులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషం.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

## వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజా వీక్షణం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు కోరారు. పెంటపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెంటపాడు జెడ్పీటీసీ అభ్యర్థి నల్లిమిల్లి విజయ్ ఆనంద్ రెడ్డి, ఆకుతీగపాడు, బోడపాడు, రావిగుంట గ్రామాలకు చెందిన ఎంపీటీసీ అభ్యర్థి గుండె కోట సత్యవతి, ముదునూరు ఎంపీటీసీ అభ్యర్థి చల్ల అప్పుల స్వామి, పెంటపాడు ఎంపీటీసీ అభ్యర్థులు కర్రి పృథ్వీకుమార్ రెడ్డి, కర్రి ప్రియాంక, బర్ల జయబాబులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అభ్యర్థులను స్థానిక సంస్థలకు ఎన్నుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భరోసా, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం పనిచేసిందన్నారు.ప్రజల ఆదరాభిమానాలతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వడ్డీ రఘురాం నాయుడు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.





# గ్రామాలలో రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ..

**దేవరకద్ర నంబరు 2 ప్రజా విక్షణం**

దేవరకద్ర ఎమ్మెల్యేజి,మధుసూదన్ రెడ్డి, ఆదేశాలతో సోమవారం బస్వాయిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు సర్పంచ్ శివ పంపిణీ చేశారు.గత ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు నోచుకోని అర్హులైన పేద కుటుంబాలకు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందిఅని అన్నారు.ఈ క్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఆదేశాల మేరకు బస్వాయిపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ జీపీవో నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి జయసుధ, గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కేంద్ర హోం మంత్రికి స్వాగతం పలికిన పాలమూరు ఎంపీ డీకే అరుణ..

**దేవరకద్ర నవంబర్ 2 ప్రజా వీక్షణం**

తెలంగాణ బీజేపీ చేపడుతున్న మహాపాదయాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా కి సోమవారం పాలమూరు ఎంపీ డీకే అరుణ,బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికి, శాలువాతో సన్మానించడం జరిగింది.




# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పూరి గుడిసెల్లో ఉండే వారిని జాగృతిలిచేస్తున్న.. ఇనకొల్లు పోలీసురావు

**కర్లపాలెం ( బాపట్ల ) : నవంబర్ 2 ( ప్రజా వీక్షణం )**

మురసు తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ ఆదేశాలపై మరియు బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బివిస్ నారాయణ బట్టు గారి సూచనలపై కర్లపాలెం రెడ్ క్రాస్ వారు స్పందిస్తూ,పూరి గుడిసెల్లో నివాసం చేస్తున్న వారు సురక్ష ప్రాంతాలకు వెళ్లాలని తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ ఇన కొల్లు పోలీస్ రావు అన్నారు.సోమవారం స్థానిక చింతయపాలెం కాలువ పక్కన ఉన్న గిరిజనులను, మరియు కర్లపాలెం లంకల దగ్గర , తుమ్మలపల్లి లోఉన్న పూరి గుడిసెలు ఉన్న వారిని జాగృతి చేయటానికి వారిని కలిసి తగు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు యారం చిన్నబ్బాయి,బుర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
6
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# మురుసు తుఫాన్ నేపథ్యంలో కమిషనర్ పట్టణ పర్యటన

### -డ్రైన్లలో అడ్డంకుల తొలగింపు

### -పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఆదేశాలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజా వీక్షణం)**

మురుసు తుఫాన్ ప్రభావం నేపథ్యంలో తాడేపల్లిగూడెం పట్టణంలో ముంపు సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు సోమవారం పర్యటించి పారిశుధ్య, డ్రైనేజీ పనులను స్వయంగా పరిశీలించారు. వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు,డ్రైన్లలో పూడిక, అడ్డంకుల తొలగింపు పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా డ్రైన్లలో ఏర్పడిన అడ్డంకులను వెంటనే తొలగించి వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, అన్ని వార్డుల్లో డ్రైన్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ సిబ్బందికి స్పష్టం చేశారు.

# కుక్కునూరులో 'ప్రశాంత' ఎన్నికల సమరం.. సున్నిత ప్రాంతాలపై పోలీసుల నిఘా పంజరం!






### -స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంత నిర్వహణే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పోలవరం డీఎస్పీ యూ. రవిచంద్ర పర్యటన

### -ఏలూరు జిల్లా ఎస్పీ కే. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో కదులుతున్న పోలీస్ యంత్రాంగం

### -శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక


**కూకనూరు సెప్టెంబర్ 02(ప్రజా వీక్షణం)**


"ప్రజాస్వామ్య పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం.. భయపడకండి, స్వేచ్ఛగా ఓటు వేయండి!" అని భరోసా కల్పిస్తూ ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎన్నికల రణక్షేత్రంలోకి దిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ఏ ఒక్క అవాంఛనీయ ఘటనకూ తావులేకుండా నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ముందస్తు కసరత్తును తీవ్రతరం చేసింది.ఏలూరు జిల్లా ఎస్పీ కే. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి కఠిన ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ యూ. రవిచంద్ర కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఆయన, స్థానిక అధికారులకు వ్యూహాత్మక దిశానిర్దేశం చేశారు.సున్నిత ప్రాంతాలపై 'స్పెషల్ ఫోకస్'.. నిరంతర నిఘా! ఎన్నికల వేళ ఎలాంటి ఉద్రిక్తతలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో డీఎస్పీ రవిచంద్ర ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితిని కూలంకషంగా సమీక్షించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేయాలని, అనుమానిత వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా పోలీస్ సిబ్బంది ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

అధికారులతో ఉన్నత స్థాయి సమన్వయ భేటీ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రిటర్నింగ్ అధికారులతో డీఎస్పీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు: టెక్నాలజీ నిఘా : సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రతి కదలికను రికార్డు చేయడం.పారదర్శకత కోసం వీడియోగ్రఫీ : పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేపట్టడం.అంతర్‌శాఖల సమన్వయం: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను విజయవంతం చేయడం. నిబంధనలు అతిక్రమిస్తే.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది!

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని డీఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూసినా, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటర్లకు పోలీసుల భరోసా ప్రజలు, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. ప్రజల రక్షణే తమ ప్రథమ ప్రాధాన్యమని, నిరభ్యంతరంగా ఎన్నికల్లో పాల్గొనేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.





# మురసు తుపాను ప్రభావం నేపథ్యంలో బాపట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మునిసిపల్ కమిషనర్ మామిళ్లపల్లి.హాసిని

**బాపట్ల : నవంబర్ 2 ( ప్రజా వీక్షణం )**




బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుపాను ప్రభావం నేపథ్యంలో బాపట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల మునిసిపల్ కమిషనర్ మామిళ్లపల్లి.హాసిని సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఆర్టీజీఎస్ -- ఏపీ ఎస్ డి ఎం ఏ విడుదల చేసిన తాజా వాతావరణ హెచ్చరికల ప్రకారం, తుపాను గత ఆరు గంటలుగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెల్లూరుకు 80 కిలోమీటర్లు, కావలికి 90 కిలోమీటర్లు, ఒంగోలుకు 120 కిలోమీటర్లు, బాపట్లకు 150 కిలోమీటర్లు కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉన్నట్లు పేర్కొన్నారు.

తుపాను సోమవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు.

ఈ నేపథ్యంలో బాపట్ల పట్టణ పరిధిలోని ప్రజలు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ సూచించారు.

ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు:

1. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దు.
2. సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లడం, సముద్ర స్నానాలు చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి.
3. ఈదురుగాలులు, భారీ వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొందరాదు.
4. తెగిపడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు. వాటిని గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.
5. లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైన సందర్భాల్లో అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి.
6. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. మురుగు కాలువలు, డ్రైనేజీలలో చెత్త వేయరాదు.
7. ఇంటి పరిసరాల్లో గాలికి ఎగిరిపోయే అవకాశం ఉన్న వస్తువులను సురక్షితంగా భద్రపరచుకోవాలి.
8. అత్యవసర సమయాల్లో మునిసిపల్ అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల సిబ్బందికి సమాచారం అందించాలి.
9. వాతావరణ పరిస్థితులపై ప్రభుత్వం, విపత్తు నిర్వహణ సంస్థలు జారీ చేసే అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎటువంటి వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కమిషనర్ కోరారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు మునిసిపల్ యంత్రాంగానికి సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు తక్షణ సమాచారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# వెంకటయపల్లి లో నిత్యవసర కిట్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ రామాంజనేయులు

**దేవరకద్ర,నవంబర్ 2, ప్రజావి క్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో గూంజ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం యాదవ సంఘం (కర్వ) సభ్యులకు కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సక్కేరి రామాంజనేయులు ముఖ్య అతిగా హాజరై నిత్యవసర కిట్లను యాదవ సంఘం (కర్వ) సభ్యులకు పంపిణీ చేశారు.అనంతరం సంఘం పెద్దలు, నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, గ్రామంలోని ప్రతి సంఘానికి అండగా నిలవడమే తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్వ సంఘం అధ్యక్షుడు శివ, ఉపసర్పంచ్ పింజరి మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంమోహన్ గౌడ్,వార్డు సభ్యుడు పింజరి మల్లికార్జున్, పెద్ద కర్వ రాములు,శేఖరప్ప, సంకటి శేఖర్,ఎల్లప్ప,కొత్తపరి ఆంజనేయులు,గోవర్ధన్ రెడ్డి, బంగారి కాశన్న,బండ్రవల్లి సుధాకర్,మల్లికార్జున్,సాగర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# గొల్లవాడలో ఇంట్లోకి నాగుపాము....

## చాకచక్యంగా పట్టుకుని అడవిలోకి వదిలిన అటవీశాఖ సిబ్బంది....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి : నవంబర్ 02 (ప్రజా వీ క్షణం న్యూస్)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)లోని గొల్లవాడలో ఓ ఇంట్లోకి నాగుపాము ప్రవేశించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది వెంటనే స్పందించి, చాకచక్యంగా పామును పట్టుకుని సమీప అటవీప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టారు.సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న వాచర్ మనోహర్ ఎంతో అప్రమత్తంగా వ్యవహరించి నాగుపామును పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. ఆయన చూపిన చొరవను సిర్పూర్ రేంజ్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వన్యప్రాణులు ఆహారం కోసం వెతుక్కుంటూ కొన్నిసార్లు దారి తప్పి జనావాసాల్లోకి వస్తుంటాయని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చిన పాములు, ఇతర వన్యప్రాణులను చంపకుండా, వాటి సంరక్షణకు సహకరించాలని సూచించారు. వన్యప్రాణులు కనిపించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందిస్తే, సిబ్బంది స్పందించి వాటిని సురక్షితంగా అటవీప్రాంతంలోకి తరలిస్తారని తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
7
www.prajaveekshanam.in

# వెంకటాపురంలో వైయస్సార్‌సీపీ 'గడప గడపకూ' ప్రచారం విజయవంతం!





- సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష..
వైయస్సార్‌సీపీ వైపే ప్రజల మొగ్గు
-ప్రతీ ఇంటినిలి సందర్శించి ప్రజా సమస్యలపై ఆరా తీసిన నాయకులు

టి. నర్సాపురం, నవంబర్ 2:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలం వెంకటాపురం గ్రామంలో వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గడప గడపకూ' ప్రచార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో సాగింది. తిరుమలదేవిపేట వైయస్సార్‌సీపీ ఎంపీపీ -1 అభ్యర్థి దాకారపు సూరిబాబు మరియు ఎంపీటీసీ అభ్యర్థి-2 కలపాల రాజీవ్ గాంధీ నేతృత్వంలో ఈ ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగింది.
గ్రామంలోని ప్రతీ వీధిలోనూ, ప్రతి గడపకూ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలే ప్రధాన అజెండాగా...గ్రామంలోని ప్రతీ అర్హత గల కుటుంబానికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని నాయకులు స్వయంగా పరిశీలించారు. చిన్నపాటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా అధికారులతో మాట్లాడతామని భరోసా కల్పించారు. గతంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ, రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. "వెంకటాపురం గ్రామంలో ఎక్కడ చూసినా వైయస్సార్‌సీపీ వైపే ప్రజల మొగ్గు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తాం."

- దాకారపు సూరిబాబు (ఎంపీపీ -1 అభ్యర్థి) మరియు
కలపాల రాజీవ్ గాంధీ (ఎంపీటీసీ అభ్యర్థి-2)

అపూర్వ స్పందన.. బ్రహ్మరథం పట్టిన ప్రజలు
గ్రామంలో అడుగుపెట్టిన వైయస్సార్‌సీపీ నాయకులకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, తక్షణ పరిష్కారానికి నాయకులు హామీ ఇచ్చారు. ప్రచార సాగే దారులన్నీ పార్టీ జెండాలు, నినాదాలతో హోరెత్తడంతో వెంకటాపురంలో పూర్తి రాజకీయ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువత మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం..

దేవరకద్ర నవంబర్ 2 ప్రజా విక్షణం

దేవరకద్ర మండలకేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపి డిఓ శ్రీనివాసరావు , సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారని ఆయన తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశానికి ముందు మున్సిపాలి కేంద్రంలోని బలు సుపల్లి గ్రామంలో ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారం..

దేవరకద్ర నవంబర్ 2 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీలోని 6 వ అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం చిన్నారులకు సోమవారం ఆ వాడు కౌన్సిలర్ అంజలి రామాంజనేయులు, అక్షరాభ్యాసం చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తూ చిన్నపిల్లల తల్లిదండ్రులకు పౌష్టిక ఆహారంపై వివరంగా తెలియజేసి సమాచారం చెప్పారు, ఇట్టి కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్ దొబ్బలి అంజలి రామాంజనేయులు, అంగన్వాడి టీచర్ రాణి ఉదయ్ కుమారి, మరియు అంగన్వాడి ఆయా చిన్నారుల తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



# చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు ఏపీ కూటమి ప్రభుత్వం,

## మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ అభినందనీయం న్యాయవాది కురగంటి రాంబాబు



నందిగామ. నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

అనంతపురం జిల్లా రాప్తాడులో పాఠశాల ప్రాంగణంలో చిన్నారులపై జరిగిన చైన్సా దాడి ఘటన అత్యంత బాధాకరమని, ఈ ఘటనలో గాయపడిన బాలికలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది కురగంటి రాంబాబు పేర్కొన్నారు. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి, గాయపడిన చిన్నారులకు అత్యుత్తమ వైద్య చికిత్స అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం హర్షణీయమని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి, చిన్నారులకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవడంఅభినందించదగిన విషయమని కొనియాడారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై శ్రద్ధ చూపడం ప్రజల్లో ప్రభుత్వంపై భరోసాను పెంచుతుందని అన్నారు. ఇటువంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం చూపిస్తున్న చొరవ, మానవీయ స్పందన ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా తన స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి ముందుకు వచ్చిన బాలిక లక్ష్మి చూపిన ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని రాంబాబు కొనియాడారు. చిన్న వయసులోనే స్నేహం, త్యాగం, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన లక్ష్మి ధైర్యాన్ని సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ ఘటన నేపథ్యంలో పాఠశాలల్లో చిన్నారుల భద్రతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యాలు భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. గాయపడిన బాలికలిద్దరికీ మెరుగైన వైద్యసేవలు అందిస్తూ, వారు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని తెలిపారు. చిన్నారుల ప్రాణాలు, వారి భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక చొరవ అభినందనీయం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టడం ప్రశంసనీయం. లక్ష్మి చూపిన ధైర్యం మానవత్వానికి ప్రతీక. ఆ చిన్నారులిద్దరూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తమ కుటుంబాల మధ్య ఆనందంగా గడపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని న్యాయవాది కురగంటి రాంబాబు ఆకాంక్షించారు.
కురగంటి రాంబాబు న్యాయవాది నందిగామ బార్ అసోసియేషన్

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి..

దేవరకద్ర నవంబర్ 2 ప్రజావిక్షణం

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఎండిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ అంశాలపై ప్రజలు దరఖాస్తులు ఫిర్యాదు చేశారు . వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హర్షద్, తదితరులు పాల్గొన్నారు.




# నందిగామలో పటిష్ట బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సుల తరలింపు

నందిగామ. నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా,నందిగామలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కేవీఆర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల వద్దకు తరలించారు.స్ట్రాంగ్ రూముల వద్ద విజయవాడ రూరల్ డీసీపీ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. భద్రతా ఏర్పాట్లను డీసీపీ స్వయంగా పరిశీలించారు.స్ట్రాంగ్ రూముల వద్ద ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, సీఐ పి. శ్రీను, ఎస్సైలు మోహనరావు, సూర్యవంశీ తదితరులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# ఎన్నికల బరిలో భార్య,భర్త

-కంచికచర్ల లో వైసిపి నుండి జడ్పీటీసీ గా వేమా.
-ఎంపిటిసి గా వేమా రోజారమణి.

కంచికచర్ల. నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

కంచికచర్ల లో జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో వైసిపి నుండి భార్య, భర్త పోటీలో ఉన్నారు. కంచికచర్ల జడ్పీటీసీగా వైసిపి అభ్యర్థి నుండి వేమా సురేష్ బాబు పోటీలో ఉండగా, కంచికచర్ల 4 వ సెగ్మెంట్ నుండి వేమా సురేష్ బాబు భార్య వేమా రోజారమణి పోటీలో ఉన్నారు. వేమా సురేష్ బాబు వైసిపి లో సీనియర్ నాయకుడుగా, పార్టీలో కీలకంగా ఉన్నాడు. 2018 నుండి పట్టణ వైసిపి అధ్యక్షుడుగా కొనసాగుతూ కంచికచర్ల పట్టణంలోనూ, మండల స్తాయిలోనూ అనుచరగణం కలిగి ఉన్నాడు. వైసిపి ప్రభుత్వం హయాంలో కంచికచర్ల మేజర్ పంచాయతీ యస్సి మహిళకు రిజర్వ్ కావటంతో పంచాయతీ సర్పంచ్ ను గెలిపించటమే కాకుండా, ప్యానల్ అంతటినీ గెలిపించి, ఉప సర్పంచ్ గా 5 ఏళ్ళు పంచాయతీ లో కీలకంగా వ్యవహరించాడు. అదే సమయంలో సురేష్ భార్య వేమా రోజారమణి కూడా గత మండల పరిషత్ పాలకవర్గంలో ఎంపిటిసి గా గెలుపొందారు. ఇరువురూ గత 5 ఏళ్ళు పాటు ప్రభుత్వం లో ప్రజాప్రతినిధులుగా కీలకంగా వయవహరించారు. ప్రస్తుతం జరుగనున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో వేమా సురేష్ బాబు వైసిపి నుండి జడ్పీటీసీ గా, సురేష్ భార్య రోజారమణి వైసిపి నుండి కంచికచర్ల 4 వ సెగ్మెంట్ కు ఎంపిటిసి గా ఇరువురు బరిలో ఉన్నారు. వైసిపి లో కంచికచర్ల లో కీలకంగా ఉన్న వేమా సురేష్ బాబు భార్య భర్తలు గెలుపుపై ధీమా గా ఉన్నారు. మండలంలో ఓటర్ల తీర్పు ఎలా ఉండనుందో వేచి చూడాలి.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ప్రగత మహబూబ్నగర్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

-అన్ని యాజమాన్యాల గురుకుల ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవ పరిరక్షణే ప్రగత ప్రధాన లక్ష్యం..

-రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి

దేవరకద్ర,నవంబర్2 ప్రజా విక్షణం

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (ప్రగత ) మహబూబ్నగర్ జిల్లా నూతన కమిటీని 24 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని యాజమాన్యాల గురుకుల ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఆత్మగౌరవం, సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రగత ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కమిటీ నిర్మాణ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.

జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెరుగుతున్న పని ఒత్తిడి, పరిపాలనా ఇబ్బందులు, హక్కులు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం:

అధ్యక్షులు: ఎం. వెంకటేష్ -- టీజీప్రేస్

ప్రధాన కార్యదర్శి: నెట్టి కొప్పుల శివకుమార్ -- ఎంజేపీటీబీసీరెస్

ఉపాధ్యక్షులు: కె. రవి -- టీజీస్పరేస్

సహాధ్యక్షులు: కె. గజవర్ధన్ రెడ్డి -- ఎంజేపీటీబీసీరెస్

కార్యదర్శి: పి. శివకుమార్ గౌడ్ -- టీజీప్రేస్

నామినేట్ చేయబడిన జిల్లా కార్యవర్గ సభ్యులు:

అధ్యక్షులు: ఎ. శ్రీనివాస్ రెడ్డి

అదనపు ప్రధాన కార్యదర్శి: ఎం. సత్యనారాయణ

ఉపాధ్యక్షులు: జె. గంగాధర్ రెడ్డి

సహాధ్యక్షులు: పి. జ్యోతి

కార్యదర్శి: టి. బాబు తదితరులు ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలి.. రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి..ఈ సందర్భంగా ప్రగత రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గురుకుల విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులపై రోజురోజుకూ పెరుగుతున్న బోధనేతర పనిభారాన్ని తగ్గించి, నాణ్యమైన విద్యాబోధనకు అనుకూలమైన పని అని వారు అన్నారు.




# తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 02 ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా యూనియన్ కౌన్సిల్ సమావేశము డి ఆర్ సి నిర్వహించడం జరిగింది.ఈ కౌన్సిల్ సమావేశానికి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేయుచున్న సమస్త గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రాజ గంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రంలో విద్యావ్యవస్థలో వచ్చుచున్న సంస్కరణలు ఆధారంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు నిర్వహణ పాత్ర అదేవిధంగా జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ఎదురుకొనుచున్న సమస్యలపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తదనంతరం 2024-26 కొమురం భీమ్ ఆశిఫాబాద్ జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ రద్దు పరచి నూతన కమిటీని ఎన్నుకోవడానికి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించినారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరి ప్రసాద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాజగోపాల్



మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రమేష్ ఎన్నికల పరిశీలకులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షులుగా అబ్దుల్ లతీఫ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ రెబ్బెన, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ సుభాష్ మండల విద్యాధికారి ఆసిఫాబాద్, జిల్లా ట్రెజరర్ గా మహేశ్వర రావు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తక్కలపల్లి ఉన్నత పాఠశాల రెబ్బెన మండలం రాష్ట్ర కౌన్సిలర్ గాజి హనుమన్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, శ్రీమతి జి సునీత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించడం జరిగింది. తదనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ కి రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు అబ్దుల్లాతీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సుభాష్ గారు మాట్లాడుతూ జిల్లాలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించుటకు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కాన్ని కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని సమస్త గెస్ట్ ప్రధాన ఉపాధ్యాయులు అందరూ హాజరు కావడం జరిగింది.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీల అభ్యర్థులకు మద్దతివ్వాలి

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు( బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాడేపల్లిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మెట్ట ఉప్పరగూడెం, ఇటుకులగుంట, అమృతపురం, లింగారాయుడుగూడెం, దండగర్ర, ఉప్పరగూడెం, తాళ్లపాలెం, మాధవరం, మోదుగగుంట, జగన్నాథపురం, మారంపల్లి, నందమూరు, ఆరుళ్ల, కృష్ణయ్యపాలెం, నవాబుపాలెం, కొత్తూరు, ఆరుగొలను గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకున్నారు. తాడేపల్లిగూడెం జెడ్పీటీసీ అభ్యర్థి నేకూరి కిరణ్‌కుమార్‌తో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు ( బాబ్జి) మాట్లాడుతూ గ్రామాల్లో





నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములయ్యే నాయకత్వం స్థానిక సంస్థలకు అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు గ్రామాల్లోని స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 5న నిర్వహించనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాబ్జి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# కోసినిలో బోరింగ్‌కు మరమ్మతులు.....

సర్పంచ్, వార్డు సభ్యుల చొరవతో ప్రజలకు తీరిన నీటి ఇబ్బందులు...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: నవంబర్ 02 (ప్రజా వీక్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని: గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో బోరింగ్ మరమ్మతులకు గురికావడంతో గ్రామ సర్పంచ్ వనకే పుల్లాబాయి దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేయించారు. బోరింగ్ పనిచేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించిన సర్పంచ్ రిపేర్ పనులు చేపట్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనకే పుల్లాబాయితో పాటు 5వ వార్డు సభ్యులు మమత, శ్రీనివాస్ పాల్గొన్నారు. బోరింగ్ మరమ్మతులు పూర్తిచేయడంతో వార్డు ప్రజలకు నీటి సమస్య పరిష్కారమైందని స్థానికులు తెలిపారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.



# తుఫాన్ జాగ్రత్తలు మరియు ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

## నందిగామ పోలీసుల హెచ్చరిక

నందిగామ, నంబర్ 2 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీ, మండల పరిధిలోని ప్రజలు తుఫాన్ ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని నందిగామ పోలీసులు సూచించారు.

తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలివాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. గాలివాన తీవ్రతకు హోర్డింగ్‌లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా 112 నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు తప్పనిసరిమున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. విజయం సాధించిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు విజయోత్సవ సభలు, ర్యాలీలు నిర్వహించకూడదని, బాణాసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. ప్రత్యర్థి వర్గాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని నందిగామ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in

# జిల్లాలో 15వ తేదీ వరకు జనజాతి గౌరవ దివస్ వేడుకలు...జిల్లా కలెక్టర్ కె హరిత




కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 2 ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జనజాతి గౌరవ దివస్ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఈ నెల 15వ తేదీ వరకు వివిధ అవగాహన, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోడపత్రులను ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పాత్రను ప్రజలకు తెలియజేయడంతో పాటు, భగవాన్ బిర్సా ముండా తదితర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, విద్యార్థులు, యువతలో గిరిజన వారసత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 3న గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర్య పోరాటంలోఅ వారి పాత్రపై పాఠశాలలు, కళాశాలలు, గిరిజన వసతి గృహాలలో అవగాహన కార్యక్రమాలు, 4వ తేదీన గిరిజన వారసత్వంపై చిత్రలేఖనం, నినాదాల పోటీలు, 5న వ్యాసరచన, కథారచన, కవితా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6వ తేదీన గిరిజన సంప్రదాయ కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణా శిబిరాలు, 7న గిరిజన కళలు, సంప్రదాయ చేతివృత్తులు, సంగీత వాయిద్యాలు విజ్ఞాన సంపదపై డాక్యుమెంటేషన్, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 9వ తేదీన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, భాషలు, సంస్కృతి, వారసత్వంపై క్విజ్ పోటీలు, 10న గిరిజన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సంక్షేమ పథకాలపై గిరిజన గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, 11న మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన గిరిజన రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులు, విద్యావేత్తలు, కళాకారులు, సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులకు సన్మానం, 13న గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, జానపద సంగీతం, నాటకాలు, వీధి నాటకాలు, 14న గిరిజన వారసత్వం, ఫోటో ప్రదర్శనలు, సంప్రదాయ చేతివృత్తుల ప్రదర్శనలు, వివిధ పోటీలలో విజేతల ప్రతిభా ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15వ తేదీన జనజాతి గౌరవ దివస్ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా, ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించడం, స్మారక కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను రాష్ట్రస్థాయి వేదికతో పాటు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు, పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, విద్యాసంస్థలు, గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములై జనజాతి గౌరవ దివస్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి పనులే ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రం..

- ప్రజల్లోకి కూటమి నేతలు గత ప్రభుత్వ పాలనకు..

-ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించండి గ్రామాల్లో అభివృద్ధి పనులను వివరిస్తూ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు నవంబర్ 2 (ప్రజా వీక్షణం )

వీరులపాడు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.మండలంలోని పొన్నవరం గ్రామం నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దేవినేని.ఉమామహేశ్వరరావు , ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ , ఇతర కూటమి నాయకులు పాల్గొని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనలో జరిగిన పనులను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మండల కేంద్రాలకు అనుసంధానంగా ప్రతి గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించాలని పేర్కొన్నారు.చెప్పాం.. చేస్తున్నాం.. చేయబోతున్నాం" అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని వివరించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలే ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరుతూ, గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.







# కివ్వాకలో తారాస్థాయికి చేరిన కూటమి ఎన్నికల ప్రచారం!

## గడపగడపకూ తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్న ఎంపీటీసీ అభ్యర్థి కుంజా వీరభద్రయ్య, జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి

కుక్కునూరు సెప్టెంబర్ 02(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కివ్వాక ఎంపీటీసీ పరిధిలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. కూటమి అభ్యర్థుల జోరు చూస్తుంటే ప్రచారంలో తిరుగులేదనిపించేలా హోరెత్తిస్తున్నారు. కివ్వాకతో పాటు పరిసర గ్రామాల్లో అధికార, విపక్షాల హోరాహోరీ నడుమ, కూటమి అభ్యర్థులు చేపట్టిన ఇంటింటి ప్రచారం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. కూటమి తరపున కివ్వాక ఎంపీటీసీ అభ్యర్థి కుంజా వీరభద్రయ్య మరియు జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి లు ఉత్సాహంగా రంగంలోకి దిగారు. కివ్వాక, రాయిగొమ్ము గ్రామాల్లోని ప్రతీ గడపకూ తిరిగి, ప్రజలతో నేరుగా మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ఈ ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన పాలనను, రాష్ట్ర భవిష్యత్తు కోసం వారు తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే స్థానిక సంస్థల్లో కూటమి గెలుపు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ/కూటమి గుర్తు అయిన 'సైకిల్' గుర్తుపై ఓటు వేసి, తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.అభ్యర్థుల ఈ జోరు ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి ఊహించని రీతిలో విశేష స్పందన లభిస్తోంది. మహిళలు, యువకులు, వృద్ధులు అభ్యర్థులకు ఘనస్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలుపుతున్నారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో ముప్పాళ్ల శివయ్య, పులి శ్రీను, రాజు, మనోజ్, సాంబయ్య తదితర ప్రముఖ నాయకులు, కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కదలివచ్చి అభ్యర్థుల విజయం కోసం శ్రమిస్తున్నారు.



పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన పాలనను, రాష్ట్ర భవిష్యత్తు కోసం వారు తీసుకుంటున్న సాహసోపేత

# దేవులపల్లి బాపూజీ పాఠశాలలో అంబరాన్ని అంటిన సంబరాలు..

## ఘనంగా బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ తందుర్తి దుర్గయ్య జన్మదిన వేడుకలు !

జంగారెడ్డిగూడెం, నవంబర్ 2:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని ప్రఖ్యాత దేవులపల్లి బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం నాడు పండుగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రియతమ చైర్మన్ తందుర్తి దుర్గయ్య పుట్టినరోజు వేడుకలు అత్యంత కోలాహలంగా, అట్టహాసంగా, ఆనందోత్సాహాల మధ్య కన్నులపండువగా జరిగాయి.కలకలలాడిన పాఠశాల ప్రాంగణంసోమవారం ఉదయం నుంచే పాఠశాల ఆపరణమంతా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది ఉత్సాహంతో కళకళలాడింది. పాఠశాల భవనాలు, ప్రాంగణాన్ని అందమైన రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలు మరియు ప్రత్యేక అలంకరణలతో ముస్తాబు చేశారు. చైర్మన్ దుర్గయ్య పాఠశాలకు చేరుకోగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ఘనంగా కేక్ కటింగ్ .. శుభాకాంక్షల వెల్లువవేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వేదికపై చైర్మన్ తందుర్తి దుర్గయ్య చేత కేక్ కట్ చేయించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. విద్యారంగంలో దుర్గయ్య గారు చేస్తున్న సేవలను, పాఠశాల అభివృద్ధికి ఆయన పడుతున్న శ్రమను కొనియాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆయన ఎప్పుడూ ముందుంటారని ప్రశంసించారు.ఆహ్లాదకరంగా విందు భోజనాలు .. పండుగ వాతావరణం ఈ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం అందరి కోసం ప్రత్యేకంగా భారీ విందు భోజనాలను ఏర్పాటు చేసింది. విద్యార్థులందరూ, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు, ఆహ్వానితులు అందరూ కలిసి ఒకే చోట కూర్చుని ఆప్యాయంగా విందు భోజనాలు స్వీకరించారు. రుచికరమైన వంటకాలతో, అందరి నవ్వులతో పాఠశాల ప్రాంగణమంతా ఒక కుటుంబ వేడుకలా మారిపోయింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని తందుర్తి దుర్గయ్యకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. వేడుకల అనంతరం అందరినీ పేరుపేరునా అభినందిస్తూ చైర్మన్ దుర్గయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులకు ఘనంగా సన్మానం...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 02 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రాజ గంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రంలో విద్యావ్యవస్థలో వచ్చుచున్న సంస్కరణలు ఆధారంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు నిర్వహణ పాత్ర అదేవిధంగా జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ఎదురుకొనుచున్న సమస్యలపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తదనంతరం 2024-26 కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ రద్దు పరచి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరి ప్రసాద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రమేష్ ఎన్నికల పరిశీలకులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షులుగా అబ్దుల్ లతీఫ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ రెబ్బెన, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ సుభాష్ మండల విద్యాధికారి ఆసిఫాబాద్, జిల్లా ట్రెజరర్ గా మహేశ్వర రావు మండలంరాష్ట్ర కౌన్సిలర్ గాజి హనుమన్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, శ్రీమతి జి సునీత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్నికైనట్టు జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించడం జరిగింది. తదనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ కి రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎలక్షన్ అబ్జర్వర్ చేతులమీదుగా గెలుపొందిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తక్కలపల్లి ఉన్నత పాఠశాల రెబ్బెన



GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

# తెలంగాణను వ్యతిరేకించిన బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు ఎక్కడిది?

- అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ ఘాటు విమర్శలు



బోయిన్ పల్లి: నవంబర్ 2 (ప్రజా వీక్షణం)

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కంటే మతపరమైన విభజన రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తోందని మదన్ మోహన్ ఆరోపించారు. హిందూ, ముస్లిం తదితర మతాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి, దేశ లౌకికవాదానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, పేదరికం వంటి కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా మతపరమైన అంశాలను ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు.

**- ఓట్ల తొలగింపు, ఎన్నికల అక్రమాలపై సమాధానం చెప్పాలి.....**

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో మార్పులు, ఓట్ల తొలగింపు, ఎన్నికల అక్రమాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న 'ఓట్ చోరీ' ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడుతున్న అమిత్ షా ముందుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. 'లోక్‌తంత్ర బచావో' అని నినాదాలు చేయడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను ఆచరణలో కాపాడాలని, రాజ్యాంగ వ్యవస్థలకు అధికారంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు.

**- తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో చెప్పాలి.....**

తెలంగాణలో అధికారంలోకి వస్తామని ప్రకటనలు చేయడం కంటే రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన సేవలేమిటో వివరించాలని మదన్ మోహన్ సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. గుజరాత్‌లోని సబర్మతి నది తరహాలో మూసీ నదిని సుందరీకరించేందుకు నిధులు కేటాయించాలని కోరినా కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన ఐఐఎం, జాతీయ మధ్యవర్తిత్వ సంస్థ వంటి విద్యాసంస్థలు, కీలక సంస్థలను గుజరాత్‌కు తరలించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రను, ప్రజల పోరాట స్ఫూర్తిని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని బీజేపీ నాయకత్వం గుర్తుంచుకోవాలని మదన్ మోహన్ హితవు పలికారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్రానికి అందించిన నిధులు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించిన తర్వాతే అధికారంలోకి వస్తామనే ప్రకటనలు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పేర్కొన్నారు.

# ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 2 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, బకాయిల సేకరణను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను 100 శాతం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి, పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ఆస్తి పన్ను సేకరణ కీలకమని తెలిపారు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో వార్డుల వారీగా పర్యటించి 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని, దీర్ఘకాలిక బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిక మొత్తం బకాయిదారులను గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలిపారు. పట్టణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సి.డి.ఎం.ఎ. పోర్టల్, డిజిటల్ మాధ్యమాల ద్వారా సులభంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన భవనాలు, విలీన ప్రాంతాలలో నిబంధనల ప్రకారం వెంటనే ఆస్తి పన్ను అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. పన్ను వసూళ్లలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను అధిగమించేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# కుక్కునూరు మండలంలో ఉత్కంఠ రేపుతున్న వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారం..

## సుడిగాలి పర్యటనలతో దూసుకుపోతున్న జడ్పీటీసీ అభ్యర్థి చిలక రాణి!

-గ్రామ గ్రామాన మార్మోగుతున్న 'ఫ్యాన్' గాలి.. అపూర్వ రీతిలో వెల్లువెత్తుతున్న ప్రజాదరణ

- పోలవరం నిర్వాసితుల 'ఆర్ అండ్ ఆర్' సమస్యే నా ప్రథమ అజెండా - చిలక రాణి

సంచలన ప్రకటన

-మహిళలు, యువత నుంచి నీరాజనాలు.. కుక్కునూరులో ఏకపక్షంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

కుక్కునూరు సెప్టెంబర్ 02(ప్రజా వీక్షణం):

స్థానిక సంస్థల ఎన్నికల పోరు రసవత్తరంగా మారిన తరుణంలో, కుక్కునూరు మండలంలో వైఎస్ఆర్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి చిలక రాణి చేపట్టిన ఎన్నికల ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. మండలంలో ఎక్కడ చూసినా రాణి హవానే కనిపిస్తోందని, గ్రామ గ్రామాన ఫ్యాన్ గాలి జోరుగా వీస్తోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఏ ఒక్క గ్రామాన్ని కూడా వదలకుండా, ప్రతి గడపకూ తిరుగుతూ ఆమె చేస్తున్న ఈ దూకుడు ప్రచారం ప్రత్యర్థులలో వణుకు పుట్టిస్తోంది.

**పది ఎంపీటీసీ సెగ్మెంట్లలోనూ సుడిగాలి పర్యటనలు :**

మండల పరిధిలోని మొత్తం 10 ఎంపీటీసీ సెగ్మెంట్లలోనూ చిలక రాణి ఉదయం నుంచి రాత్రి వరకు విశేషంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఆమె చేస్తున్న పాదయాత్రలు, రోడ్‌షోలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మహిళలు తమ ఇంటి ఆడపడుచులా భావించి ఆమెకు హారతులు పడుతూ, బొట్లు పెట్టి ఘనస్వాగతం పలుకుతున్నారు. యువత బైక్ ర్యాలీలతో, పెద్దలు ఆశీస్సులతో ఈ ప్రచారం ఒక పండగ వాతావరణాన్ని తలపిస్తోంది.

ప్రధాన హామీలు – ఆర్ అండ్ ఆర్ సమస్యపై ప్రత్యేక దృష్టి :

ప్రచారంలో భాగంగా ప్రతి బహిరంగ సభలోనూ, కార్నర్ మీటింగ్‌లోనూ చిలక రాణి ప్రజల సమస్యలపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసితులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ఆర్ అండ్ ఆర్ సమస్యను ఆమె తన ప్రచారంలో ప్రధానాస్త్రంగా మలచుకున్నారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ---**

"పోలవరం ముంపు బాధితులు, నిర్వాసితులు పడుతున్న వేదన నాకు తెలుసు. నేను జడ్పీటీసీగా గెలిచిన మరుక్షణమే ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెడతాను. ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి, నిర్వాసితుల చిరకాల ఆర్ అండ్ ఆర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు విశ్రమించేది లేదు" అని గట్టి హామీ ఇస్తున్నారు.

"ప్రజా సేవే నా ఊపిరి" --- భావోద్వేగ ప్రసంగాలు :

రాజకీయాలను వ్యాపారంగా కాకుండా ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తానని చిలక రాణి చెబుతున్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, తనకు ఓటేసి గెలిపిస్తే కుక్కునూరు మండలాన్ని అన్ని రంగాల్లోనూ రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేస్తున్నారు. మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, ఉపాధి అవకాశాల కల్పనే తన ధ్యేయమని స్పష్టం చేస్తున్నారు.

**భారీగా కదిలిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు:**

చిలక రాణి గెలుపే లక్ష్యంగా కుక్కునూరు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ అభ్యర్థులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక యువత అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్తుండటంతో వైఎస్ఆర్సీపీ విజయం నల్లేరు మీద నడకలా మారిందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

**ఘన విజయం ఖాయమంటున్న విశ్లేషకులు:**

గ్రామీణ ప్రాంతాల్లో చిలక రాణికి లభిస్తున్న ప్రజా మద్దతు, మహిళల ఓటు బ్యాంకు మరియు పార్టీ కేడర్ యొక్క ఐక్యతను బట్టి చూస్తే.. కుక్కునూరు మండల జడ్పీటీసీ స్థానంలో వైఎస్ఆర్సీపీ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పోలింగ్ గడువు సమీపిస్తున్న కొద్దీ ప్రచార జోరు మరింత ఊపందుకుంటుండటంతో కుక్కునూరులో రాజకీయం తారాస్థాయికి చేరింది.



# రాష్ట్రస్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులు...

జిల్లా కలెక్టర్ కె.హరిత

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 2 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మేడ్చల్ జిల్లాలోని సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో అక్టోబర్ 29 నుండి 31వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుడ్ బాల్ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా జట్టు సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, బాలుర ఫుట్‌బాల్ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు అత్యున్నత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి లో 2వ స్థానం సాధించిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో విలీన రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ జిల్లా జట్టు మేనేజర్ ఎం.రమేష్, జిల్లా జట్టు కోచ్ బి.రాజశేఖర్, ఖేలో ఇండియా కోచ్ కడతాల రాకేష్, పి డి లు విద్యాసాగర్ ప్రవీణ్, ప్రభాకర్, చిరంజీవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
03 మంగళవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ఒక వార్డు

- ఒక రోజు' కార్యక్రమం

- భరత్ నగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి - అధికారులకు కాలనీవాసుల వినతి

**బోయిన్ పల్లి, నవంబర్ 2 (ప్రజా వీక్షణం):**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా చేపట్టిన 'ఒక వార్డు – – ఒక రోజు' కార్యక్రమం భరత్ నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తూ, స్థానిక నివాసులతో ముఖాముఖి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కొరత, గతంలో అధికారులకు అందించిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల గురించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో పలుమార్లు తెలియజేసిన సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని, ప్రస్తుతం నెలకొన్న ఇతర సమస్యలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంక్షేమ సంఘం తరపున ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా అధికారులకు క్షేత్రస్థాయి పరిస్థితులపై స్పష్టత వస్తుందని, కాలనీల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ రావు, సలహాదారులు రత్నారావు, వెంకటేశ్వర్లు, మూర్తి, బాబు, నరేష్, వెంకటేష్ యాదవ్, బుచ్చిబాబు, దేవిడ్, రాంబాబు, కృష్ణ, వేణుగోపాల్, రాజు, అమృత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల హక్కుల పరిరక్షణే మన ధ్యేయం: ములకలపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు తుర్రం శ్రీను

- ములకలపల్లి మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- ఐఅధ్యక్షుడిగా తుర్రం శ్రీను, కార్యదర్శిగా కల్లూరి కిషోర్ బాధ్యతల స్వీకరణ.. మొత్తం 15 మందితో పటిష్టమైన కార్యవర్గం ఏర్పాటు

- కమలాపురం సర్పంచ్‌కు జరిగిన అవమానంపై అధికారులపై విరుచుకుపడిన నూతన నాయకత్వం

- ప్రోటోకాల్ నిబంధనలను గాలికొదిలేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

**ములకలపల్లి నవంబర్ 02: (ప్రజా వీక్షణం)**

ములకలపల్లి మండలంలో సర్పంచుల సంఘం నూతన కమిటీని సోమవారం సర్వసభ్య సమావేశంలో అత్యంత ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకతాటిపైకి వచ్చి ఎంతో ఐక్యతతో ఈ నూతన కార్యవర్గాన్ని కొలువుదీర్చారు. గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ ముందుకు సాగనుంది. ఈ సమావేశంలో మండల సర్పంచులంతా చర్చించుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్షులుగా తుర్రం శ్రీను (తిమ్మంపేట), ఉపాధ్యక్షులుగా మడకం విజయ (రచ్చన్న గూడెం), కార్యదర్శిగా కల్లూరి కిషోర్ (ముత్యాలంపాడు), సహాయ కార్యదర్శిగా గంప సుజాత (మాదారం), కోశాధికారిగా వాడే రాము (గుట్ట గూడెం) సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ కార్యవర్గ సభ్యులుగా భూక్య ధర్మ (పూసుగూడెం), ఊకే ఆదిలక్ష్మి (వీకే రామవరం), వగ్గెల రాధ (కమలాపురం), రసపుత్ర తిరుపతమ్మ (రామచంద్రాపురం), సోడే చైతన్య (పాత గంగారం), కోర్సా ఆదిలక్ష్మి (మూకమామిడి), తానం పద్మ (చవిటి గూడెం), మడకం రవి (పొగలపల్లి), గడ్డం సుజాత (తాళ్లపాయి), కారం వెంకటేష్ (పాత గుండలపాడు) సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు తుర్రం శ్రీను, కల్లూరి కిషోర్ మీడియాతో మాట్లాడుతూ మండలంలోని సర్పంచులందరం ఐక్యంగా ఉంటూ గ్రామాల అభివృద్ధి కోసం, సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం కలిసి పోరాడుతామని గట్టిగా పేర్కొంటూ, ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావాల్సిన నిధులు, సంక్షేమ ఫలాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడటంలో తమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో నూతన నాయకత్వం ఇటీవల కమలాపురం గ్రామంలో జరిగిన సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కమలాపురం గ్రామ సర్పంచ్ వగ్గెల రాధ గారికి సమాచారం ఇవ్వకుండా, ఆమె లేకుండా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గ్రామ పంచాయతీ ప్రథమ పౌరురాలైన సర్పంచ్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని, సర్పంచ్ ప్రోటోకాల్‌ను విస్మరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను హెచ్చరిస్తూ ఒకవేళ అధికారుల తీరు మారకపోతే సర్పంచులందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేయగా, ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



# కూకట్‌పల్లి ట్రక్ పార్కు భూములను వేలం వేయొద్దు.. ప్రజా అవసరాలకే వినియోగించాలి

- మూడు ఎకరాల స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యానవనాలు, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి

- భూముల అమ్మకాల ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి: బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**బోయిన్ పల్లి, నవంబర్ 2 (ప్రజా వీక్షణం)**

: కూకట్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 121 నుంచి 157 వరకు ఉన్న మొత్తం 33 ఎకరాల భూముల్లో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేయాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యానవనాలు, యువతకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకత్వంలో చేపట్టిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కాపాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను విక్రయించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కూకట్‌పల్లి గ్రామ పరిధిలో అభివృద్ధి పనుల కోసం గతంలో



స్థానికులు తమ పట్టా భూములను సైతం స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అందజేశారని గుర్తుచేశారు. అలాంటి భూములను ప్రజా సంక్షేమానికి వినియోగించాల్సింది పోయి, వేలం ద్వారా విక్రయించేందుకు ప్రయత్నించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేస్తే పరిసర ప్రాంతాల్లోని సుమారు 60 బస్తీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కూకట్‌పల్లి ప్రాంతంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన పార్కులు, ఆటస్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాల కొరత ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను విక్రయించకుండా ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని సూచించారు. యువత క్రీడల్లో రాణించేందుకు తగిన మైదానాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, చిన్నారులు, వృద్ధులు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఉద్యానవనాలు కూడా అవసరమని పేర్కొన్నారు. అందువల్ల మూడు ఎకరాల ట్రక్ పార్కు స్థలాన్ని ప్రజా అవసరాలకు కేటాయించి, క్రీడా మైదానం, ఉద్యానవనాలు, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని పునఃపరిశీలించి భూముల వేలం ప్రక్రియను నిలిపివేయాలని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన భూములను అమ్మకాలకు పెట్టడాన్ని విరమించుకోకపోతే ప్రజల పక్షాన మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వెంకటాపురంలో ఆదర్శ రాజకీయ వాతావరణం:

## కాంగ్రెస్ సీనియర్ నేత ఎల్లిన వెంకట రత్నం సమక్షంలో వైయస్సార్‌సీపీ గడప గడపకూ ప్రచారం



**టి. నర్సాపురం, నవంబర్ 2 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన వైయస్సార్‌సీపీ 'గడప గడపకూ' ప్రచార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో సాగింది. సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా సాగుతున్న ఈ ప్రచారంలో గ్రామ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. అయితే, ఈ కార్యక్రమం అందరి దృష్టిని విశేషంగా ఆకర్షించిన ఒక ముఖ్య సంఘటన స్థానికంగా ప్రత్యేక చర్చనీయాంశమైంది. అదే కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకుడు ఎల్లిన వెంకట రత్నం వైయస్సార్‌సీపీకి మద్దతుగా ఈ ప్రచారంలో పాల్గొనడం!ప్రత్యేక ఆకర్షణగా వెంకట రత్నం భాగస్వామ్యం టి. నర్సాపురం మండలంలోని వెంకటాపురంలో తిరుమలదేవిపేట వైయస్సార్‌సీపీ ఎంపీపీ -1 అభ్యర్థి దాకారపు సూరిబాబు మరియు ఎంపీటీసీ అభ్యర్థి-2 కలపాల రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో 'గడప గడపకూ' కార్యక్రమం జోరుగా సాగింది. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి గడప వైయస్సార్‌సీపీ శ్రేణుల కోలాహలంతో మార్మోగింది. మహిళలు మంగళహారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ నాయకులకు ఘనస్వాగతం పలికారు.ఈ కోలాహలంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత ఎల్లిన వెంకట రత్నం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైయస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారంలో అడుగుపెట్టడం విశేషం. వెంకటాపురం గ్రామానికి అందుతున్న సంక్షేమ ఫలాలను, జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రభావితమైన ఆయన... గ్రామాభివృద్ధి కోసం అంతా కలిసికట్టుగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు."గ్రామాభివృద్ధే మన అందరి లక్ష్యం"ఎల్లిన




వెంకట రత్నం వైయస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలు, రాజకీయాలు వేర్వేరు అయినప్పటికీ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం అనే వచ్చేసరికి అందరం ఒక్కటేనని చాటిచెప్పడానికి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వైయస్సార్‌సీపీ ద్వారానే గ్రామంలో నిజమైన సంక్షేమం సాధ్యమవుతుందని, రాబోయే రోజుల్లో వెంకటాపురాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎల్లిన వెంకటరత్నం స్పష్టం చేశారు.కాంగ్రెస్ సీనియర్ నేత ఎల్లిన వెంకట రత్నం సమక్షంలో వైయస్సార్‌సీపీ శ్రేణుల్లో రెట్టింపైన ఉత్సాహం కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేత వెంకట రత్నం తమ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొనడంతో వైయస్సార్‌సీపీ అభ్యర్థులు దాకారపు సూరిబాబు, కలపాల రాజీవ్ గాంధీలతో పాటు స్థానిక కార్యకర్తల్లో ఉత్సాహం ఒక్కసారిగా రెట్టింపు అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "గ్రామంలో ఎక్కడ చూసినా వైయస్సార్‌సీపీ వైపే ప్రజల మొగ్గు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు వెంకట రత్నం లాంటి నాయకులు కూడా గ్రామాభివృద్ధి కోసం మా పక్షాన నిలవడం మా బలాన్ని మరింత పెంచింది" అని హర్షం వ్యక్తం చేశారు.పార్టీలకతీతంగా గ్రామంలో నెలకొన్న ఈ ఐక్యత వాతావరణం వెంకటాపురం చరిత్రలో నిలిచిపోతుందని, ప్రజల సంక్షేమం కోసం నాయకులంతా ఒక్కటవుతున్నారనడానికి ఈ ఘటనే నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు.

# సోలక్‌పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి -- ఎమ్మెల్యే

**పటాన్ చేరు : నవంబర్ 2(ప్రజా వీక్షణం)**

పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని సూచించారు. రైతులకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్దన్, మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# విశ్వక్ సేన్‌కు 'కల్ట్' డబుల్ షాక్..

## 'లైలా' కంటే తక్కువ వసూళ్లు, ఇకపై సినిమాల ఎంపికే కీలకం!




మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌కు కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలు దక్కడం లేదు. విభిన్న కథలు, కొత్త తరహా ప్రయోగాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నప్పటికీ, వరుస పరాజయాలు ఆయన కెరీర్‌పై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా 'లైలా' వంటి భారీ నిరాశ తర్వాత తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన 'కల్ట్' సినిమాపై విశ్వక్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త స్లాషర్ జానర్‌ను పరిచయం చేస్తున్నానంటూ ప్రచార కార్యక్రమాల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు పెంచారు. కానీ విడుదలైన మొదటి రోజే ఈ చిత్రానికి ప్రతికూల స్పందన రావడంతో విశ్వక్‌కు మరోసారి నిరాశ ఎదురైంది.

విశ్వక్ సేన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన 'కల్ట్' శుక్రవారం థియేటర్లలో విడుదలైంది. యూత్‌ను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం ఆశించింది. అయితే విడుదలైన వెంటనే సినిమాకు ప్రతికూల స్పందన మొదలైంది. కథ, కథనం ప్రేక్షకులను మెప్పించలేకపోయాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మొదటి రోజు వచ్చిన స్పందన తర్వాత వారాంతంలో అయినా వసూళ్లు పుంజుకుంటాయని ఆశించినప్పటికీ, అలాంటి పరిస్థితి కనిపించలేదని ట్రేడ్ వర్గాల అంచనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా విశ్వక్ గత చిత్రం 'లైలా'తో పోలిస్తే కూడా 'కల్ట్' తొలి వారాంతపు వసూళ్లు తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాతో విశ్వక్ సేన్ నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను నిరూపించుకోవాలని భావించారు. కొత్త జానర్‌లో ప్రయోగం చేయడం ద్వారా ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని అందించాలని ప్రయత్నించారు. అయితే ఆ ప్రయోగం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. సినిమాపై ఆయన పెట్టుకున్న నమ్మకానికి, ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందనకు మధ్య భారీ వ్యత్యాసం కనిపించింది. వరుస పరాజయాలు ఎదురవుతున్న నేపథ్యంలో విశ్వక్ తన కథల ఎంపికపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు విభిన్నమైన కథలతో యూత్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మళ్లీ బలమైన విజయాన్ని అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం విశ్వక్ సేన్ ఆశలన్నీ తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో నటించిన 'ఈనగారానికి ఏమైంది రిపీట్' సినిమాపైనే ఉన్నాయి. గతంలో వచ్చిన 'ఈనగారానికి ఏమైంది' చిత్రానికి ఉన్న గుర్తింపు నేపథ్యంలో ఈ కొత్త ప్రాజెక్టుపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా నవంబర్ 19న థియేటర్లలో విడుదల కానుంది.

# అందరినీ సంతృప్తి పరచడం సాధ్యం కాదు..

## 'రామాయణ' విమర్శలపై ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



భారతీయ సినీ సంగీతానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ తన తాజా చిత్రం 'రామాయణం'పై వస్తున్న విమర్శలకు స్పందించారు. ఒక కళాకారుడు చేసే ప్రతి పనిని అందరూ మెచ్చుకోవడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రముఖ సాంకేతిక నిపుణుడు స్టీవ్ జాబ్స్ చెప్పిన మాటను గుర్తుచేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'అందరినీ సంతృప్తి పరచాలనుకుంటే ఐస్‌క్రీమ్ అమ్ముకోండి' అని స్టీవ్ జాబ్స్ చెప్పినట్లు రెహమాన్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ఒక్కో అభిరుచి ఉంటుందని, అందరి అభిప్రాయాలకు అనుగుణంగా సంగీతాన్ని రూపొందించడం సాధ్యం కాదనే భావనను ఆయన ఈ వ్యాఖ్యల ద్వారా వ్యక్తం చేశారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రానికి ఏఆర్ రెహమాన్, హాలీవుడ్ సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'మంగళ్ రంగ్' పాటపై ప్రేక్షకుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా పాట సంగీత శైలిపై కొందరు విమర్శలు చేశారు. ఈ పాటను అర్జిత్ సింగ్, శ్రేయా ఘోషల్ ఆలపించారు. ఈ విమర్శలపై స్పందించిన రెహమాన్.. తన సంగీతానికి తానే తొలి విమర్శకుడినని చెప్పారు. ఒక పాటను రూపొందించడం వెనుక నెలల తరబడి ఆలోచన, కృషి ఉంటాయని వివరించారు. ఏదైనా నిర్ణయానికి రావడానికి తనకు సమయం పడుతుందని, ఒక్క రోజులోనే ఒక ఆలోచనను ఖరారు చేయనని స్పష్టం చేశారు. 'రామాయణ' కోసం భారీ స్థాయిలో సంగీతాన్ని రూపొందిస్తున్నామని రెహమాన్ వెల్లడించారు. భారతీయ వెర్షన్‌తో పాటు హాలీవుడ్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని మరో వెర్షన్‌కు కూడా సంగీతం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రం ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. కొన్ని పాటలు మొదటిసారి విన్నప్పుడు ఒకలా అనిపించినా, కాలం గడిచేకొద్దీ మరింతగా నచ్చుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాటలోని ఒక్క అంశాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని మొత్తం సంగీతంపై నిర్ణయానికి రావద్దని సూచించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ ప్రాజెక్టును రెండు భాగాలుగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళిక రూపొందించింది. మొదటి భాగాన్ని 2026 నవంబర్ 5న, రెండో భాగాన్ని 2027 దీపావళి సందర్భంగా విడుదల చేయాలని నిర్ణయించారు.

# రూ.800 కోట్ల క్లబ్‌లోకి 'జైలర్ 2'..

## కోలీవుడ్‌లో రజనీకాంత్ సరికొత్త రికార్డ్!




-ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్లు దాటిన 'జైలర్ 2' వసూళ్లు

-ఈ ఘనత సాధించిన తొలి తమిళ చిత్రంగా సరికొత్త రికార్డ్

-18 రోజుల్లోనే ఈ అరుదైన మైలురాయిని అందుకున్న సినిమా

రజనీకాంత్ పాత రికార్డులను సైతం అధిగమించిన వసూళ్లు

-భారత్‌లో రూ. 456 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 18 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్ల వసూళ్ల మార్క్‌ను దాటిన తొలి తమిళ చిత్రంగా ఈ సినిమా రికార్డు నెలకొల్పింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అక్టోబర్ 15న విడుదలైన ఈ యాక్షన్ కామెడీ సీక్వెల్, వసూళ్లలో తన జోరును కొనసాగిస్తోంది. ప్రముఖ ట్రేడ్ ట్రాకర్ 'సాక్‌నిల్క్' వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 18వ రోజు నాటికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 808 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో దేశీయంగా రూ. 456 కోట్ల నెట్ (సుమారు రూ. 534 కోట్ల గ్రాస్) రాబట్టగా, విదేశాల్లో రూ. 273-274 కోట్ల వరకు వసూళ్లు సాధించింది. 18వ రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 11.2 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం. ఈ భారీ వసూళ్లతో 'జైలర్ 2' తమిళ చిత్ర పరిశ్రమలో మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. రజనీకాంత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన '2.0' చిత్రం లైఫ్‌టైమ్ కలెక్షన్లను కూడా ఇది అధిగమించింది. అంతేకాకుండా 'పీకే', 'ఛావా' వంటి చిత్రాల మొత్తం వసూళ్లను కూడా దాటి 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ వారం చివర్లో 'రామాయణ' వంటి భారీ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో 'జైలర్ 2' వసూళ్ల వేగం కొంత తగ్గే అవకాశం ఉంది.

# ప్రేమలో దారుణంగా మోసపోయా



ప్రేమలో మోసపోయి డిప్రెషన్‌కు గురయ్యానన్న రెజీనా

-2020లో తన జీవితంలో ఈ చేదు అనుభవం ఎదురైందని వెల్లడి

-ఇతరుల ప్రేమ కన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం ముఖ్యమన్న నటి

విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె ఎ ల ఎ శ

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com